క్లుప్తంగా

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి



ఎల్లారెడ్డి : జహీరాబాద్ ఎంపీగా మరోమారు బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలో మాట్లాడుతూ బీబీ పాటిల్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి మండలంలోని బూత్‌లలో బీజేపీకి ఆధిక్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, దేవేందర్, బాలకిషన్,ఎస్ఎన్‌రెడ్డి, సతీష్, కాశీరాం తదితరులున్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల బీజేపీ కార్యాలయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాపురెడ్డి, రవీందర్‌రావు, లింగారావు, శ్రీకాంత్ తదితరులున్నారు.

గాంధారిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జహీరాబాద్ బీజేపీ పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయానికి కార్యకర్తలు బాగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు మధుసూదన్ రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా బుధవారం తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా వినోద్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇంతియాజ్, అశోక్, ప్రధాన కార్యదర్శిగా వహీద్, సహాయ కార్యదర్శులుగా అంజయ్య, సుధాకర్, కోశాధికారిగా ప్రసాద్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్‌ను గెలిపంచాలన్నారు. మోతెకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్, లింగరావు, బొల్లారం సాయిలు, బాపిరెడ్డి, తదితరులున్నారు.

చిన్నదేమి శివారులో శ్రమదానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని చిన్న దేమిశివారులోని మైశమ్మ ఆలయం ఆవరణలో బుధవారం యువకులు గ్రామ పెద్దలు శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పిట్లం(జుక్కల్): బీఆర్ఎస్ పార్టీ పిట్లం మండల ఉపాధ్యక్షుడు మంచి స్వప్న శశిధర్ దంపతులు, మండలంలోని ధర్మారం గ్రామం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ సరోజ, శివాజీ దంపతులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు అశోక్‌రావ్, బాలాజీరావ్, బెజుగం నర్సింలు మంగళవారం రాత్రి బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఆద్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగారాం తదితులు పాల్గొన్నారు.

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుతో కుప్రియాల్ గ్రామస్తులు



కాంగ్రెస్‌లో చేరుతున్న సంగోజీవాడి బీఆర్ఎస్ నేతలు

• ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : అసెంబ్లీ ఎన్నికల్లో నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. బుధవారం మండలంలోని పద్మాజివాడి గ్రామంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీబీ పాటిల్ ఎంపీగా ఉన్నన్ని రోజులు మండలంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో వ్యక్తి గతంగా రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సంగారెడ్డి, సేవాదల్ నాయకుడు లింగాగౌడ్, నాయకులు రూపెందర్ రెడ్డి, లింగారెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంగోజివాడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సంగోజివాడి ఉప సర్పంచ్ గైనీ శివాజీ, గ్రామ అధ్యక్షుడు గడ్డంలింగం, యూత్ అధ్యక్షుడు గంటప్రశాంత్, మైనార్టీయూత్ అధ్యక్షుడు షాబొద్దీన్‌తో పాటు హమీద్, గైనిరాజు, నాగరాజు, బుధయ్య తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు షౌకత్‌అలీ తదితరులున్నారు.

కష్టపడి పనిచేయాలి

రామారెడ్డి : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానంను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం రామారెడ్డి మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మదన్‌మోహన్‌రావు మాట్లాడారు. పదేళ్లుగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రామారెడ్డికి చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రద్ధతో విద్యనభ్యసించాలి

ఖిక్కనూరు : ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి జీవిత గమ్యాన్ని చేరుకోవాలని మానసిక వైద్యుడు జి రమణ పేర్కొన్నారు. బుధవారం భిక్కనూరు మండల కేంద్రం సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రతిదానికి ఆందోళన చెందవద్దని, నిదానంగా ఆలోచిస్తే పరిష్కారం దొరుకుతుందన్నారు. విద్యార్థులతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. సబ్జెక్ట్‌ను పునశ్చరణ చేసుకుంటే పరీక్షల్లో సులువుగా రాయగలుగుతామన్నారు. చదువుతో పాటు సాయంత్రం పూట ఆటలపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్య సమస్యలుంటే హెల్త్ సూపర్‌వైజర్‌ను కలవాలన్నారు. సెల్‌ఫోన్లు వాడవద్దన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా మానసికంగా ఇబ్బందులు ఉన్నవారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇస్తున్నామని జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డాక్టర్ వంగ రాహుల్‌కుమార్ అన్నారు. విద్యార్థులు ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి కౌన్సిలింగ్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయన్న,అధ్యాపకులు నరసింహ, రాంశంకర్, విజయ్, సత్యం హెల్త్ సూపర్‌వైజర్ దీవేన, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మానసిక వైద్యుడు రమణ

తాడ్వాయిలో ట్రాక్టర్ల ప్రదర్శన



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో బుధవారం ఉగాది సందర్భంగా గ్రామ దేవతల చుట్టూ ట్రాక్టర్లను ఊరేగింపు నిర్వహించారు. ఎడ్లు లేక పోవడంతో సాంప్రదాయాలు మరువ వద్దనే ఉద్దేశంతో రైతులు ట్రాక్టర్లను అందంగా అలంకరించి గ్రామ దేవతలు, శబరిమాత, శివాలయాల చుట్టూ ప్రదర్శన చేశారు. అలాగే మండలంలోని బ్రాహ్మణపల్లి, కృష్ణాజీవాడి, బ్రహ్మాజీవాడి, దేమికలాన్, నందివాడ, ఎర్రాపహాడ్ గ్రామాలలో ఎడ్లబండ్ల ప్రదర్శనతో పాటు ట్రాక్టర్లను కూడా ప్రదర్శన చేశారు. సాయంత్రం జాతర నిర్వహించారు.

స.హ.చట్టం కరపత్రాల ఆవిష్కరణ



కామారెడ్డి అర్బన్ : సమాచార హక్కు చట్టంతో ఎన్నో విషయాలు ప్రజలకు తెలుస్తున్నాయని, ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలు కావడం ప్రజల చేతుల్లోనే ఉందని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద సమాచార హక్కు చట్టం కరపత్రాలను ఆవిష్కరించారు. కమిటీ ప్రతినిధులు సిర్నాపల్లి ప్రదీప్‌కుమార్, శివపూజ లింబయ్య తదితరులున్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో కమ్యూనిటీ హాల్‌కు విరాళం



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని శ్రీ మల్లిఖార్జున ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి దాతలు గోలి దీప నరేష్ రూ.10,116, దేవల సత్తవ్వ రూ.11 వేలు ఉరుదొండ భూమవ్వ నర్సింలు రూ.10,116, చొప్పున మొత్తం రూ. 31,232 విరాళం అందశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మార్కంటి స్వామి, ఉపాధ్యక్షుడు భోజన్న గారి రాజు పాటిల్, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్, కోశాధికారి గుడెల్లి గంగారాం, ప్రతినిధులు దేవల శేఖర్, నీలం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం వద్ద అంబలి కేంద్రం



కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా భవనం వద్ద బుధవారం తైద (రాగి) అంబలి కేంద్రాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు ప్రారంభించారు. అంబలిని ఉచితంగా అందించడానికి ముందుకొచ్చిన సంఘం కోశాధికారి కే.మల్లేశంను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బి.గంగాగౌడ్, ప్రతినిధులు ఎస్.ఉపేందర్, నరసయ్య, మనోహర్, రాష్ట్ర కౌన్సిలర్ జి.నాగాగౌడ్ తదితరులున్నారు.

సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బుధవారం సాయంత్రం 6 గంటలకు తలపెట్టిన కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీగా తరలివచ్చారు. తరలివెళ్లిన వారిలో బీజేపీ నాయకులు కాసర్ల రాజలింగం, కాసర్ల రవీందర్, ఉప్పు లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామ పంచాయతీలో కూలీలు చేపడుతున్న ఉపాధి పనులు బుధవారం స్థానిక ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. కూలీలు హాజరు మస్టర్లను పరిశీలించి వారి హాజరును తనిఖీ చేశారు.

సమాచారం..

12న అంబ బాయమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

బాన్సువాడ : ఈనెల 12న మండలంలోని బోర్లం గ్రామంలో అంబ బాయమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ బాధ్యులు సందీప్ తెలిపారు. ఆలయం నిర్మాణం పూర్తయిందని, ఆలయంలో అంబ బాయమ్మ మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఆయన అన్నారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ పూజ కరపత్రాల ఆవిష్కరణ



బాన్సువాడ : హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం బాన్సువాడ సరస్వతి మాత ఆలయంలో ఆలయ ధర్మ కర్త పోచారం శంభూరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష గురు స్వామి రాజు మాట్లాడుతూ ఈనెల 13న సరస్వతి దేవి ఆలయం వద్ద హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజ ఉంటుందని, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరువుతున్నారన్నారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. ఈ ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు కృష్ణరెడ్డి, హనుమాన్ దీక్ష స్వాములు పాలకుర్తి దత్తు, గాండ్ల ఉమ మహేష్ తదితరులున్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి



రాంపూర్‌లో ముస్తాబైన ఈద్గా

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో రంజాన్ పండగకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మైనారిటీ నాయకులు బుధవారం తెలిపారు. గురువారం రంజాన్ పండగ సందర్భంగా పట్టణ శివారులోని ఈద్గావద్ద నమాజు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఈద్గాలు ముస్తాబు

బాన్సువాడ రూరల్ : రంజాన్ సందర్భంగా నిర్వహించే ప్రత్యేక ప్రార్థనకోసం మండలంలోని ఆయా గ్రామాల్లో ఈద్గాలను ముస్తాబు చేశారు. గురువారం రంజాన్ పండుగ ఉండటంతో ఈద్గా వద్ద పిచ్చిమొక్కలు తొలగించి, రంగులు వేశారు.

జోరుగా షాపింగ్

కామారెడ్డి రూరల్: రంజాన్ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముస్లింలు వేడుకల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పండుగకు కొత్త దుస్తుల కొనుగోళ్లతో పాటు బ్యాంగిల్స్, అత్తార్, పాదరక్షలు, గాజులు, జ్యువెల్లరీ తదితర ఐటమ్స్ కొనుగోళ్లతో జిల్లా కేంద్రంలోని సుభాష్‌రోడ్డు, తిలక్‌రోడ్డు, కొత్తబస్టాండ్, తదితర బాజర్ దుకాణాలు సందడిగా మారాయి. కొత్త వెరైటీ వస్త్రాలు, అభరణాలతో దుకాణాలు ఆకట్టుకుంటున్నాయి.

హన్మాజీపేట్‌లో ఘనంగా జాతర



బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జాతర మహోత్సవం నిర్వహించారు. అందంగా అలంకరించిన ఎడ్లబండ్లతో గ్రామదేవతల గుడుల చుట్టు ప్రదక్షిణలు చేయించారు. కుస్తీపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రామస్తులు రంగరిగారి సంజీవ్, ప్రవీణ్‌గౌడ్, అక్బర్, సింగం సంతోష్, శ్రీనివాస్, భానుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : వడదెబ్బ తగుల కుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్‌వో నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పని చేస్తున్న కూలీలకు ఆరోగ్య శాఖ తరపున ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు ఇఫ్తార్



దేశాయిపేట్‌లో ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు



హన్మాజీపేట్‌లో..

బాన్సువాడ రూరల్ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరీల్ శ్రీనివాస్‌రావు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. వారితో పాటు కలిసి రంజాన్ ఉపవాస దీక్ష విరమించారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహితుల జ్ఞాపకార్థం ఇఫ్తార్ విందు

బాన్సువాడ రూరల్ : అకాలమరణం చెందిన ముస్లిం మిత్రుల జ్ఞాపకార్థం హిందూ యువకుడు డాక్టర్ రంగరిగారి సంజీవులు ఇఫ్తార్ ఏర్పాట్లు చేశారు. హన్మాజీపేట్‌కు చెందిన మహ్మద్ హైమద్, ఫారూఖ్ పాషాలు గతంలో మృతి చెందారు. వారి జ్ఞాపకార్థం సంజీవులు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. మసీద్‌లో సేవలందించిన మొల్సాబ్‌ను సన్మానించారు.

ఆలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం



గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిదిలోని గౌరారం గ్రామంలోని సీతారామాంజనేయ ఆలయ అభివృద్ధి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధ్యక్షునిగా సజ్జన పల్లి ఎల్లయ్య, ఉపాధ్యనిగా చాకలి కిషన్, సలహాదారుడిగా బెజుగం అశోక్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఉగాది సంబరాలు



రాజంపేట : రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉగాది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గమ్మ దేవతకు ఎండ్లబండ్ల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో జడకొప్పులాట అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం నిర్వాహకులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఎల్‌వోసీ అందజేత

ఖిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తకు శస్త్రచికిత్సకు అవసరమైన డబ్బులకు సంబంధించిన ఎల్‌వోసీని కాంగ్రెస్ నేతలు బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన నాగార్తి నర్సరెడ్డి బీఆర్ఎస్ కార్యకర్త. నాలుగేళ్లుగా మోకళ్ల నొప్పితో బాధపడుతున్నాడు. బీఆర్ఎస్ హయాంలో తన మొకాళ్ల నొప్పికి ఎల్‌వోసీ కోసం తిరిగినా పని కాలేదు. ఇటీవల కాంగ్రెస్ నేతలకు విన్నవించగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు కుప్రియాల ఏన్గు శ్రీనివాస్‌రెడ్డి వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ. 1.30లక్షల ఎల్‌వోసీ ఇప్పించారు. బుధవారం ఎల్‌వోసీని బాధితుడు నర్సారెడ్డికి అందజేశారు. నర్సారెడ్డి ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్‌రెడ్డి, నేతలు వినోద్‌గౌడ్, ఏలేటి రమేష్‌రెడ్డి, పైళ్ల రమేష్‌రెడ్డి, నాగార్తి బాల్‌రెడ్డి, చిన్న భూంరెడ్డి తదితరులున్నారు.



ఎల్‌వోసీని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్తం

ఎల్లారెడ్డిలో ఫిజియోథెరపీ క్యాంప్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. ఫిజియోథెరపీ క్యాంప్‌లో దివ్యాంగులకు వైద్యులు డాక్టర్ అరుణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశం, శివకుమార్, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

బోరుబావికి మరమ్మతులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల కేంద్రానికి సంబందించి చిట్యాల శివారులోని బోరుబావికి బుధవారం మరమ్మతులు చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో తాడ్వాయిలో తాగునీటి సమస్యలు నెలకొనగా జీపీ ఆధ్వర్యంలో బోరుకు మరమ్మతులు చేయించారు.

మంత్రిని కలిసిన నాయకులు



నిజాంసాగర్(జుక్కల్) : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను బుధవారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కలిశారు. బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి వచ్చిన మంత్రి దామోదరను కలిసి ఆస్పత్రుల్లో మౌళిక వసతుల కల్పన చేయాలని కోరారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యాలయంలో బుధవారం వీడ్కోల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థులు ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సువర్ణరాణి గంగారెడ్డి, ప్రిన్సిపాల్ హన్మంతు రవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాద బాధితులను జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ పరామర్శించారు. భరోసాగా ఉంటానని హామీనిచ్చారు.

అగ్ని ప్రమాద బాధితులకు దుస్తుల పంపిణీ

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కొండాపూర్ తండాకు చెందిన అగ్ని ప్రమాద బాధితులకు బుధవారం సాయంత్రం లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుస్తులు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు బాధితులకు నిత్యావసర వస్తువులు, బట్టలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దశరథ్‌నాయక్, సుప్పాల రాజు, గోవింద్, ఫూల్‌సింగ్, నగేష్, బలరాంనాయక్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.